క్లుప్తంగా

పోలింగ్ బూత్‌ల పరిశీలన



పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న విద్యాలత

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలోని లాలుతండా, అనిశెట్టిపల్లి, ప్రశాంతినగర్‌లలోని ఎన్నికల పోలింగ్ బూత్‌లలో మౌలిక సదుపాయాలను జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి విద్యాలత పరిశీలించారు. పోలింగ్ బూత్‌లలో తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సూపరింటెండెంట్ అంకుబాబు తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌కు టెంట్ వితరణ



హెచ్‌ఎంకు టెంట్ అందజేస్తున్న దాతలు

జూలూరుపాడు: కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గురువారం దాతలు టెంట్‌ను వితరణ చేశారు. కాకర్లకు చెందిన దాతలు కూరపాటి కృష్ణారావు, ఉడతా కృష్ణారావు, మేడ వెంకటేశ్వర్లు, దాసరి నాగయ్య, దొప్పా వీరయ్య, మిర్యాల రమేష్, చెవుల మాణిక్యం, ముత్తినేని అప్పయ్యల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యుల ఆర్థిక సహకారంతో టెంట్‌ను పాఠశాల హెచ్‌ఎం సంజీవరావుకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, సత్యం, నయీమ్, బి.సంపత్, మిర్యాల రమేష్, పీఈటీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



స్వామి వారిని పల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం

టేకులపల్లి: దాతలు ఆంధ్రప్రదేశ్ నంద్యాల ఎస్పీ కుడితి రఘువీరారెడ్డి, కల్యాణి దంపతుల వితరణతో మండల కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో రామానుజ చార్యుల పంచ లోహ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టాచార్యులు శ్రీరంగం అజయ్ సాయి చక్రి బృందం చేత ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మహా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దాత కుడితి కల్యాణి, చెన్న కేశవరెడ్డి, ఎంపీపీ భూక్యా రాధ, సర్పంచ్‌లు బోడ నిరోషా, బోడ సరిత, గుడిపూడి సత్యనారాయణ, గుడిపూడి మోహన్‌రావు, బోడ మంగీలాల్, భూక్యా సైదులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్ల తనిఖీ



తనిఖీ చేస్తున్న అధికారులు

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెం పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌లను జిల్లా వైద్య శాఖ డిప్యూటీ డెమో ఎండీ ఫైజ్ మోహియుద్దీన్ తనిఖీలు చేశారు. రికార్డులు పరిశీలించి, లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రామవరం ఎంసీహెచ్ సెంటర్‌లోని స్కానింగ్ సెంటర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







ఇల్లెందులో నామినేషన్ పత్రాలు అందజేస్తున్న హరిప్రియ(బీఆర్‌ఎస్), రవీంద్రనాయక్(బీజేపీ), రమణాల లక్ష్మయ్య(బీఎంపీ), మెస్సు ఉషారాణి, ముక్తి రాజు

అసెంబ్లీ ఎన్నికల కోలాహలం..

భారీ ర్యాలీలతో నామినేషన్ల దాఖలు

తెలంగాణ శాసనసభ ఎన్నికలు ఈనెల 30న జరగనున్నాయి. ఈ సందర్భంగా కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో ఎన్నికల కోలాహలం నెలకొంది. ఈ క్రమంలో వివిధ పార్టీల నుంచి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారాలూ కొనసాగుతున్నాయి. మరోపక్క కలెక్టర్ ఆదేశాల మేరకు కళాబృందాలచే ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్నారు.



నామినేషన్ వేసేందుకు పట్టణంలో ప్రదర్శనగా వెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

ఇల్లెందు: ఐదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసిన ప్రజలు తనను మరోమారు ఆశీర్వదించాలని ఇల్లెందు బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. గురువారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. తొలుత జేకే బస్టాఫ్‌లో గల ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తెలంగాణ తల్లి, కొమురంభీం, బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ పుర వీధులు గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలవలేని నేతలు అక్రమాల ద్వారా గద్దెనెక్కాలనుకుంటున్నారని ప్రజలు జాగ్రత్తగా ఓటు వేయాలన్నారు. ఈ ర్యాలీలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బిందు, దిండిగల రాజేందర్, జానీపాషా తదితరులు ఉన్నారు.

14 మంది 16 సెట్ల నామినేషన్లు దాఖలు..

ఇల్లెందు అసెంబ్లీకి ఆరో రోజు 14 మంది 16 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం ఇల్లెందు అసెంబ్లీ స్థానానికి తొలుత కోరం కనకయ్య (కాంగ్రెస్), రమణాల లక్ష్మయ్య (బహుజన్ ముక్తి పార్టీ), భూక్యా మంగీలాల్ (ఇండిపెండెంట్), రాంబాయి అలియాస్ బానోతు హరిప్రియ (బీఆర్‌ఎస్), మెస్సు ఉషారాణి (ఇండిపెండెంట్), రవి పోలె బోయిన (ఇండిపెండెంట్), నాగేశ్వరరావు సూర్నపాక (ఇండిపెండెంట్), కృష్ణ మోకాళ్ల (ఇండిపెండెంట్), ముక్తి రాజు (ఇండిపెండెంట్), రవీంద్ర నాయక్ ధరావత్ (బీజేపీ), గుగులోతు భద్రు (ఇండిపెండెంట్), దుగ్గి కృష్ణ (సీపీఎం), అనురాధ గుమ్మడి (ఇండిపెండెంట్), వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ బానోతు (ఇండిపెండెంట్)లు ఉన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



చుంచుపల్లి: అవగాహన కల్పిస్తున్న కళాకారులు

చుంచుపల్లి: కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు తెలంగాణ సాంస్కృతిక సారధి పాగి వెంకన్న బృందం గురువారం ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. విద్యార్థుల కుటుంబ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొని అధిక శాతం నమోదయ్యే విధంగా చొరవ తీసుకోవాలని ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఎంపీడీఓ మంగమ్మ మాట్లాడుతూ.. ఓటర్లను చైతన్యవంతులను చేయడానికి అన్ని గ్రామపంచాయతీల్లో కళాకారులతో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో చుంచుపల్లి ఎంపీఓ గుంటి సత్యనారాయణ, కాలేజీ ప్రిన్సిపాల్ కె.రమేష్, పంచాయతీ కార్యదర్శి బొంతు బాబూరావు, ఆర్‌ఐ గుగులోత్ మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ సీఈ సత్యనారాయణ

పాల్వంచ: ప్రతీఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కేటీపీఎస్ 5, 6 దశల ఇన్‌చార్జ్ సీఈ టి.సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక కర్మాగారంలోని సమావేశ మందిరంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. ఓటు హక్కును విధిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో సమాజ సేవ చేసే వ్యక్తులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందంచే ఆటపాటలతో ఓటు హక్కును వివరిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ ఎస్.త్రినాథ్‌బాబు, డీపీఆర్‌ఓ ఎస్.శ్రీనివాస్, ఎంపీడీఓ సీతారాం, ఎస్‌ఈ జీవీ ధర్మారావు, డీవైసీసీఏ పి.రామారావు, ఇన్‌చార్జ్ ఎస్‌ఈ డి.వరప్రసాద్, సురేంద్రాచారి, అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

జూలూరుపాడు: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ లావుడ్యా సోనీ అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి అధికారులు ఆయాశాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో హాజరు కావాలని సూచించారు.

ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న సర్పంచ్ రమేశ్

పాల్వంచ: దంతెలబోర ఎస్సీ కాలనీకి చెందిన నల్లమోతుల జ్యోతి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న సర్పంచ్ గద్దల రమేశ్ ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం గురువారం రూ.4వేల ఆర్థిక సాయం అందించారు.

మెకానిక్ కుటుంబానికి...

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. గురువారం పట్టణ టూవీలర్ మెకానిక్ వర్క్స్ ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాగా ప్రవీణ్ కుటుంబానికి రూ.12,500 నగదును అందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ఎస్‌కె.వలీ సహకరించిన తోటి మెకానిక్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వండి



మాట్లాడుతున్న ఉమ

పాల్వంచ: వలస ఆదివాసీల సమస్యలు వివిధ పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చి, పరిష్కరిస్తామని హామీ ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు వీరమల్ల ఉమ అన్నారు. గురువారం మండలంలోని మల్లారం, చిరుతానిపాడులో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశాల్లో మాట్లాడారు. దశాబ్దాల కాలంగా ఇక్కడ పోడు కొట్టుకుని జీవనం సాగిస్తున్న వలస ఆదివాసీల పట్ల ప్రభుత్వాలు వివక్ష చూపిస్తున్నాయన్నారు. హరితహారం పేరుతో అటవీ అధికారులు భూములు లాక్కుని వారి జీవనంపై దెబ్బకొట్టారన్నారు. కుల, ఆదాయ సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. సమావేశంలో వీరమల్ల మల్లయ్య, గణేశ్, సమ్మయ్య, మంగయ్య, సురేశ్, మనోజ్, రాము, జ్యోతి, లక్ష్మి, సీత మంగమ్మ పాల్గొన్నారు.

రోడ్డుపై తొలగిన అడ్డంకులు



బారికేడ్లను తొలగించిన దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

కొత్తగూడెంటౌన్: అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడంతో కొత్తగూడెంలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి 100 మీటర్ల దూరంలోకి ఐదుగురు వ్యక్తులు మినహా ఎవరినీ అనుమతించడం లేదు. మరో 100 మీటర్ల దూరంలో బారికేడ్లను ఏర్పాటు చేసిన పోలీసులు ఎవరినీ లోపలికి అనుమతించడం లేదు. దీంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ ఇబ్బందులపై ×బారికేడ్లతో బెంబేలు¥అనే కథనం గురువారం సాక్షిలో ప్రచురితమైంది. స్పందించిన పోలీసులు బారికేడ్లను తొలగించారు. రైటర్‌బస్తీకి, ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లే ప్రయాణికులకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పునరుద్ధరించారు.

ప్రతీగడపకూ ‘సంక్షేమం’ అందుతోంది..



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

సూపర్‌బజార్(కొత్తగూడెం): కొత్తగూడెం మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ కౌన్సిలర్ల బలం 25 నుంచి 30కి పెరిగిందని, మిగిలిన ఆరుగురు కూడా వస్తారని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం నూతనంగా సీపీఐ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే వనమా నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై మంత్రి కేటీఆర్ సమక్షంలో సీపీఐ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. మున్సిపాలిటీలో మిగిలిన ఆరుగురు కౌన్సిలర్లు కూడా త్వరలో బీఆర్‌ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. ప్రతిగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, త్వరలో జరిగే ఎన్నికల్లో నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురుతుందని దీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ధర్మరాజు, నూతనంగా చేరిన కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ



రంగాకిరణ్‌ను సన్మానిస్తున్న నాయకులు

పాల్వంచ: పొత్తులో భాగంగా కొత్తగూడెం సీటు జనసేన పార్టీకి వెళ్లిందని, బీజేపీ బలపర్చిన ఆ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. గురువారం స్థానిక శ్రీనగర్ కాలనీలో బీజేపీ అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు గృహంలో పట్టణ అధ్యక్షుడు మానుపురి ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న రంగాకిరణ్‌ను సన్మానించారు. మాట్లాడుతూ.. బీజేపీ అంటేనే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, పార్టీ ఆదేశాలను తప్పక పాటించాలని కోరారు. ఈ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక పాలన పోవాలన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కార్యక్రమంలో యడ్లపల్లి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి చింతల చెర్వు శ్రీనివాస్, జైన్, కటికల రంజిత్, గంధం ప్రసాద్, జల్లారపు శ్రీను, మురళీ, భట్టు గాంధీ, సందీప్, బత్తుల వెంకటేశ్వర్లు, నరేశ్, వెంకన్న, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాడే నాయకులను ఎన్నుకోండి

చుంచుపల్లి: అంగ బలం, ఆర్థిక బలంతో ఉన్న అధికార పార్టీ ఒకవైపు, అవకాశవాద పొత్తులతో కమ్యూనిస్టు పార్టీ ఇంకోవైపు ఉన్నారని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి కామేష్ అన్నారు. గురువారం రుద్రంపూర్, గౌతమ్‌పూర్ కాలనీలలో మన కొత్తగూడెం – మన కామేష్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. కామేష్ మాట్లాడుతూ.. డబ్బు, అధికారం ఉందని బీఆర్‌ఎస్ పార్టీ కొత్తగూడెంలో చేయని అరాచకం లేదన్నారు. రాజకీయ స్వలాభం కోసం కమ్యూనిస్టు పార్టీలు కూడా దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు అవకాశం కల్పిస్తే కొత్తగూడెం ప్రజల గొంతుకను అసెంబ్లీలో వినిపిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కేతిని కుమారి, కోలా మల్లిక, గుడివాడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: తెలంగాణలో బహుజనుల రాజ్యస్థాపనే బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) లక్ష్యమని ఇందుకోసం ప్రజలు ఆశీర్వదించాలని ఆ పార్టీ ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాదావత్ ప్రతాప్ అన్నారు. ఈ మేరకు గురువారం టేకులపల్లి మండలంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి మద్రాస్‌తండా, కొండంగులబోడు, కోయగూడెం, ముత్యాలంపాడు గ్రామాల్లో ముమ్మరంగా పర్యటించారు. ఇంటింటికీ తిరిగి బీఎస్పీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరించారు.

కార్యక్రమంలో పూనెం రామస్వామి, శేఖర్, మంగీలాల్, కిషన్, శర్మ, నాగేశ్వర్‌రావు, వెంకన్న, రాజేష్, లోకేష్, కిరణ్, ,సాయి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిమానమే ప్రోత్సహిస్తోంది..



కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ డీవీ

ఇల్లెందురూరల్: ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అన్నివర్గాల ప్రజలు ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని సుభాష్‌నగర్‌లో పార్టీ మండల శాఖ ఎన్నికల కార్యాలయాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుతో కలిసి కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజవకర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు నిర్వహించిన గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రజలు చూపిన అభిమానం ప్రస్తుతం కాలుకు గాయమైనా ఉత్సాహంగా ప్రచారం కొనసాగించేలా ప్రోత్సహించిందని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎన్నికలకు భిన్నంగా ఈసారి కుట్రలు, కుతంత్రాలతో జరిగే ప్రమాదం లేకపోలేదని, కార్యకర్తలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరు రెచ్చగొట్టినా సంయమనం పాటించాలన్నారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మొదటి ప్రచారంతోనే ఎమ్మెల్యేగా కోరం కనకయ్య విజయం ఖాయమైందన్నారు. అనంతరం సుభాష్‌నగర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఆళ్ల నాగేశ్వరరావు, వజ్జ శ్రీనివాస్, గుమ్మడి అపర్ణ, కమల.. కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ శాఖల అధ్యక్షులు పులి సైదులు, దొడ్డ డానియేలు, మున్సిపల్ మాజీ చైర్మన్ యదళ్ళపల్లి అనసూర్య, నాయకులు జానీ, రాంచందర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తేజం ఆశయాలు సాధించుకుందాం..

టేకులపల్లి: టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామంలో సీనియర్ సీపీఐ నాయకుడు నల్లమాస్ తేజం అమరుడని, ఆయన ఆశయ సాధనకు నాయకులు, కార్యకర్తలు ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం తేజం ప్రథమ వర్ధంతి సందర్భంగా స్తూపం వద్ద, ఆయన ఇంటి వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ నిర్మాణంలో ఈ గ్రామంలో పార్టీ ఎదుగుదలకు, అసెంబ్లీ ఎన్నికల్లో సైతం నాయకత్వం వహించినట్లు చెప్పారు. బొమ్మనాపల్లి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ తేజం ఆశయాలను సాధిస్తామని పేర్కొన్నారు. గుగులోతు రామచందర్, నల్లమాస రాజన్న, వరప్రసాద్, ధనలక్ష్మి, అయిత నాగర్జున చారి, వెంకన్న, మాచర్ల సత్యం, నరసింహారావు, నరేందర్, గుగులోత్ శ్రీను, మధు, గంగా లచ్చమ్మ, జానయ్య, హరీష్ గౌడ్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఐటీ దాడులు



సూపర్‌బజార్(కొత్తగూడెం): నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్, సీపీఐ నాయకులు

సుజాతనగర్: ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే ధైర్యం లేక ఐటీ దాడులకు పాల్పడుతున్నారని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆరోపించారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఐటీ దాడుల నేపథ్యంలో గురువారం సుజాతనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటీ దాడులు ప్రజాస్వామ్య వ్యతిరేకమని, తమకు అడ్డుగా ఉన్నవారిపై కక్ష సాధించేందుకు, మానసికంగా దెబ్బ తీసేందుకు ఉద్దేశ్యపూర్వకంగా దాడులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రత్యర్థులను వేధించడానికి బీఆర్‌ఎస్ పార్టీ తన అధికారాలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. సమావేశంలో మడిపల్లి శ్రీనివాసులు, ఎండీ కరీమ్ పాషా, లోశెట్టి నాగార్జున్, కస్నబోయిన లక్ష్మణ్, అనుముల చిన్న రాములు, చిమట చంద్రయ్య పాల్గొన్నారు.

సూపర్‌బజార్(కొత్తగూడెం): ప్రతిపక్ష అభ్యర్థులపై దర్యాప్తు సంస్థల దాడులు హేయకరమని, బీజేపీతో బీఆర్‌ఎస్ అంతర్గత ఒప్పందంతోనే ఈ దాడులు జరుగుతున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా అన్నారు. పాలేరు, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఇళ్లపై ఐటీ దాడులను నిరసిస్తూ గురువారం సీపీఐ కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్‌ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందని, దీంతో బీజేపీని ఆశ్రయించి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బందెల నర్సయ్య, వాసిరెడ్డి మురళీ, భూక్యా దస్రు, భాగం మహేశ్వరరావు, పల్నాటి ప్రశాంత్ పాల్గొన్నారు.

జూలూరుపాడు: కాంగ్రెస్ నాయకుల ఇళ్లు, కార్యాలయాలపై ఉద్దేశ్యపూర్వకంగానే ఐటీ దాడులు చేస్తున్నారని, ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి అన్నారు. గురువారం జూలూరుపాడులో విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో మంగీలాల్ నాయక్, నున్నా రంగారావు, నరసింహారావు, మధుసూదన్‌రావు, పుల్లయ్య పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: ఓటమి భయంతోనే బీజేపీ సహకారంతో బీఆర్‌ఎస్ నాయకత్వం కాంగ్రెస్ నేతల ఇళ్లపై ఐటీ దాడులు చేయిస్తోందని జెడ్పీ చైర్మన్, ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటీ దాడులను నిరసిస్తూ మండలంలోని సుభాష్‌నగర్ కూడలిలో గురువారం కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు. కనకయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారం చేజారుతుందన్న భయంలో వెంటాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు ఎలాగైనా గట్టెక్కుందుకు బీజేపీతో ఉన్న రహస్య స్నేహాన్ని వినియోగించుకుంటోందని ఆరోపించారు. యదళ్లపల్లి అనసూర్య, పులి సైదులు, అరెం కిరణ్, పాయం స్వాతి, కల్తి పద్మ పాల్గొన్నారు.

విప్లవ పార్టీ అభ్యర్థులను గెలిపించండి



న్యూడెమోక్రసీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మధు

టేకులపల్లి: అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నామని చెప్పి ప్రజల్ని నమ్మించి నట్టేట ముంచిన వ్యక్తులని, పార్టీలను ఓడించి విప్లవ పార్టీలైన సీపీఐ(ఎంఎల్) అభ్యర్థి మోకాళ్ల కృష్ణని గెలిపించాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఇల్లెందు నియోజకవర్గ కన్వీనర్ ఆవునూరి మధు, జడ సీతారామయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం టేకులపల్లిలో జరిగిన ఎన్నికల మండల జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో గెలిచిన కోరం కనకయ్య, హరిప్రియ అభివృద్ధి కోసమే పార్టీలు మారామని జనాన్ని నమ్మబలికించి నట్టేట ముంచారని విమర్శించారు. టేకులపల్లి మండలం, నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వివిధ పార్టీలో గెలిచి వారి స్వప్రయోజనాల కోసం పార్టీలు మారారే తప్ప ప్రజాప్రయోజనాల కోసం కాదన్నారు. నిజంగానే అభివృద్ధి కోసం పార్టీలు మారితే టేకులపల్లి నుంచి గెలిచిన అభ్యర్థులు సీతారామ ప్రాజెక్టు కోసం ఏం చేశారో చెప్పాలని, పోడు భూముల పట్టాల విషయంలో ఏం చేశారో వివరించాలన్నారు. గత ఎన్నికలలో ఇల్లెందు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కుర్చీ వేసుకుని పోడు భూములకు పట్టాలు ఇస్తానని చెప్పి ఓడ ఎక్కినాక ఓడ మల్లయ్య.. దాటినాక బోడ మల్లయ్య.. అన్నట్టుగా పట్టాలు ఇవ్వకపోగా ప్రజల చేతుల్లో ఉన్న పోడు భూములు లాక్కుని ఫారెస్ట్ అధికారులచే అనేక ఇబ్బందులకు గురిచేసి అక్రమ కేసులు పెట్టి జైళ్లలో పెట్టారని ఆరోపించారు. భూమి లేకపోతే బతుకు లేదని ప్రజలందరూ ఎంత వేడుకున్నా మానవత్వం లేకుండా వ్యవహరించారని పేర్కొన్నారు. ఇదే ఫారెస్ట్ వారు గ్రామాల మీద పడి పోడు భూములను ఆక్రమించుకుంటుంటే ప్రజలందరూ వెళ్లి ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్‌పర్సన్ కోరం కనకయ్యను వేడుకున్నప్పటికీ కనీసం స్పందించలేదని కేసుల పాలైనటువంటి రైతులనీ కనీసం పలుకరించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి సీతారామ ప్రాజెక్టును చూసేందుకు వెళ్లిన న్యూడెమోక్రసీ నాయకులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అందుకే న్యూడెమోక్రసీ మోకాళ్ల కృష్ణని అసెంబ్లీ ఎన్నికల పోటీలో నిలబెడుతోందని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కల్తి వెంకటేశ్వర్లు, భూక్యా హర్జ్య, తుపాకుల నాగేశ్వరావు, డి.ప్రసాద్, ఎల్.విశ్వనాథం, గౌని నాగేశ్వరరావు, నోముల భానుచందర్, ఎట్టి నరసింహారావు, గూగుల్ రామచంద్రు వెంకట్రావు రవి, ధరావత్ వెంకన్న, మేకల వినోద్, రుక్కమ్మ, నోముల కళావతి పాల్గొన్నారు.